www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 11 ఫిబ్రవరి 2023

5

తూర్పుగోదావరి



14న హెల్త్ మేళా : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 14న హెల్త్ మేళా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని మలకపల్లి పిహెచ్సి కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కొవ్వూరు డివిజన్ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే పర్యవేక్షణ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. హెల్త్ మేళాలో రోగులకు సేవలు అందించడంతోపాటు సైకిల్ ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఈ మేళాను విజయవంతం చేసేందుకు సిబ్బంది అందరకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ జి.మైకేల్ ప్రకాష్ పర్యవేక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రుణగ్రహీతలపై ఇఎంఐ భారం


- ముగిసిన మారటోరియం.. రుణాలపై పెరిగిన వడ్డీ
- రుణాల గడువు పెంచాలని కోరుతున్న లబ్ధిదారులు
- సకాలంలో వేతనాలు రాక ఉద్యోగుల వెతలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రుణ గ్రహీతలను ఇఎంఐ భారం వెంటాడుతోంది. కరోనా వైరస్ విజృంభణ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా లాక్‌డౌన్ అమలు చేసిన విషయం విధితమే. దీంతో ఆర్థిక లావాదేవీలు పూర్తిగా స్తంభించాయి. ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు, ప్రతిపక్ష పార్టీల డిమాండ్‌తో కష్ట కాలంలో తొలుత ఆరు నెలల పాటు మారటోరియం ఇచ్చారు.. అనంతరం ఆ గడువును 18 నెలలకు పెంచారు. దీంతో అల్పాదాయ వర్గాలు మారటోరియం అవకాశం వినియోగించుకుని 18 నెలలపాటు ఈఎంఐలు చెల్లించడం మానేశారు. ఇప్పుడు ఆ మొత్తం గుదిబండగా మారింది. ఒక పౌరుడు గృహ నిరాణం నిమిత్తం 20 ఏళ్ల కాల వ్యవధి పెట్టుకుని రూ.20 లక్షలు రుణం తీసుకుంటే 240 నెలలు పాటు సమాన వాయిదాలలో రుణం చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పుడు 18 నెలలు పాటు వాయిదాలు చెల్లించడం మానేయడంతో ఆ మొత్తంతో పాటు అందుకైన వడ్డీని మిగిలిన రుణ మొత్తానికి కలిపి మళ్లీ వాయిదాలు విభజించడంతో ఇప్పుడు వాయిదాల మొత్తం బాగా పెరిగింది. కరోనాకు ముందు రూ.10 వేలు ఇఎంఐ చెల్లిస్తుంటే ఇప్పుడు ఆ మొత్తం రూ.12 నుంచి రూ.13 వేలుకు పెరిగింది.

ఉద్యోగులకు తప్పని వెతలు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గత కొన్ని నెలలుగా సకా లంలో జీతాలు రాకపోవడంతో సేవింగ్ ఖాతాల్లో ఉన్న సొమ్ముల ను హోల్డ్‌లో పెడుతున్నారు. దీంతో ఆయా ఖాతాదారులు కనీస అవసరాలకు సొమ్ములు విత్ డ్రా చేసుకునే అవకాశం లేదు. వాస్తవానికి రిజర్వు బ్యాంక్ మారటోరియం రుణ గ్రహీతలకు వెసులుబాటు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికి వాస్తవ రూపంలో హామీ నెరవేరలేదు. మారటోరియం కాలం మొత్తం ఈఎంఐలను రుణ కాలానంతరం చెల్లించే విధంగా మార్పు చేస్తారని రుణ గ్రహీతలు భావించినప్పటికి ఆ మొత్తాన్ని అసలులో కలపడంతో ఇప్పుడు ఇఎంఐ భారంగా మారింది. పలు బ్యాంకులలో గృహ రుణాలు తీసుకున్న లబ్ధిదారులు సకాలంలో ఈఎంఐలు చెల్లించకపోవడంతో ఆయా బ్యాంకులలో నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పీఎ) పెరుగుతూ వస్తుంది. గతంలో రుణాలపై ఫిక్స్‌డ్, ఫ్లోటింగ్ వడ్డీలు ఉండేవి. రుణ గ్రహీతలు ఆ ఆప్షన్ ఎంచుకునేవారు. ఇప్పుడు ఫ్లోటింగ్ మాత్రమే ఉండడంతో గృహ రుణాలపై రెండు శాతం వడ్డీలు పెరిగాయి. కరోనాకు ముందు కనిష్టంగా 6.65 శాతం నుంచి గరిష్టంగా 6.7 శాతం వడ్డీ ఉండగా ఇప్పుడు ఆ వడ్డీ 8.55 శాతం నుంచి 9.05 శాతానికి పెరిగాయి. మారటోరియం సమయంలో వాయిదాల బకాయి సొమ్ముకు వడ్డీ, ఇప్పుడు పెరిగిన వడ్డీ కలిపి ఈఎంఐ పెరగడంతో సామాన్య మధ్యతరగతి రుణ గ్రహీతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



నూతన గృహ రుణాలపై వడ్డీ భారం

నూతనంగా రుణాలు తీసుకునే వారికి గృహరుణాలపై వడ్డీ సవాల్‌గా మారింది. సివిల్ స్కోర్ ఆధారంగా గృహ రుణాలపై వడ్డీ నిర్ణయిస్తున్నారు. తాజాగా రుణాలు పొందే వారికి 8.55 శాతం నుంచి 9.05 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. ఈ వడ్డీ మొత్తం తక్కువగా అనిపించినప్పటికి ప్రతి నెలా చెల్లించే ఇఎంఐ వడ్డీ మినహాయించుకుని మిగిలిన మొత్తాన్ని అసలుకు జమ చేస్తున్నారు. ఈ దామాషాగా లెక్కిస్తే సాలుసరి వడ్డ వచ్చే సరికి 12 శాతం వడ్డీ అవుతుందని రుణ గ్రహీతలు లబబోదిబో మంటున్నారు. ప్రైవేట్ రుణాలు తెచ్చుకునే వారికి అర్ధ సంవత్సరం లేదా వార్షిక వాయిదా పద్ధతిన వడ్డీ వసూలు చేస్తారు. ఉదాహరణకు రూ. 20 లక్షల రుణంపై రూ.20 వేలు ఈఎంఐ చెల్లిస్తే సుమారు రూ.18 వేలు వడ్డీ పోను రూ.2 వేలు మాత్రమే అసలు జమ అవుతుంది. అందుకే గృహ రుణాలు పొందిన వ్యక్తులు ఏళ్ల తరబడి చెల్లించినా అసలులో కొంత కూడా తగ్గనున్నట్టు కనిపించదు.

వాహన రుణాలపై పది శాతం వడ్డీ..

వాహన రుణాలపై ప్రస్తుతం పది శాతం వడ్డీలు బ్యాంకులు వసూలు చేస్తున్నాయి. వ్యక్తి రుణాలపై 9.5 శాతం నుంచి 10 శాతం వసూలు చేస్తున్నాయి. స్వదేశీ విద్యా రుణాలకు 8 నుంచి 8.5 శాతం వసూలు చేస్తుండగా విదేశీ విద్యా రుణాలకు 10 నుంచి 10.5 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై గత రోజుల్లో లేని విధంగా ఇప్పుడు 7.25 శాతం గరిష్టంగా వడ్డీ ఇస్తున్నారు. అయినప్పటికి పెద్ద నోట్ల రద్దు అనంతరం బ్యాంకులలో ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు వేయడానికి పౌరులు అంతగా ఆసక్తి చూపించకపోవడంతో ఘననీయంగా తగ్గింది. ఇప్పటికే విలీనం పేరుతో పలు బ్యాంకులు కనుమరుగవుతుండగా రానున్న రోజుల్లో బ్యాంకుల మనుగడ ప్రశ్నార్ధకమేనని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. బ్యాంకుల ఉనికిని కోల్పోయే రీతిలో వేల కోట్ల రూపాయలు కుంభకోణాలకు బడా పారిశ్రామిక వేత్తలు బోర్డులు తిప్పేస్తున్న పరిస్థితుల్లో వడ్డీలు పెంచి సామాన్య రుణగ్రహీతల నడ్డి విరుస్తుండడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.రిజర్వు బ్యాంక్ జోక్యం చేసుకుని మారటోరియం సమయంలో బకాయి వాయిదాలను రుణం ముగింపు సమయానికి కలుపుతూ గడువు పెంచాలని కోరుతున్నారు.



ఈనో పరిశ్రమ ఎదుట సిఐటియు నాయకులు, సిబ్బంది సంబరాలు

సదరన్ డ్రగ్స్ ఫార్మా(ఈనో) పరిశ్రమలో సిఐటియు ఘన విజయం

ప్రజాశక్తి - ధవళేశ్వరం

రాజమహేంద్రవరం రూరల్‌లోని సదరన్ డ్రగ్స్ ఫార్మలో(ఈనో) పరిశ్రమలో జరిగిన గుర్తింపు ఎన్నికల్లో 36 ఓట్ల మెజారిటీతో సిఐటియు బలపర్చిన సదరన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ వర్కర్స్ యూనియన్ ఘన విజయం సాధించింది. శుక్రవారం జిల్లా కార్మిక శాఖ అధికారులు పర్యవేక్షణలో పరిశ్రమలో కార్మిక సంఘ గుర్తింపు ఎన్నికలు జరిగాయి. మొత్తం 80 మంది పర్మినెంట్ కార్మికులు ఓట్ల ఉండగా 76 ఓట్లు పోలయ్యాయని దీనిలో సిఐటియుకి 56 ఓట్లు రాగా స్వతంత్ర యూనియన్‌కి 20 ఓట్లు పోలయ్యాయి. 36 ఓట్లు మెజారిటీతో సిఐటియు గెలిచినట్టు రిటర్నింగ్ అధికారి ధృవీకరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, ఎస్ఎస్.మూర్తి, కోశాధికారి కెఎస్‌వి.రామచంద్రరావు, జిల్లా కార్యదర్శి కె.రామకృష్ణ, బి.పూర్ణిమరాజు కార్మికులకు అభినందనలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కార్మికులని మభ్య పెట్టి గెలిచిన యూనియన్ పరిశ్రమ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్మికులకు నష్టం చేసే ద్రోహ పూరిత ఒప్పందం చేసిందన్నారు. మూడేళ్ల కాలంలో కార్మికులపై పని భారం, యాజమాన్యం వేధింపులు పెరిగాయన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు ఐక్యంగా సిఐటియుని తిరిగి గెలిపించారని పేర్కొన్నారు. గతంలో 4 వేతన ఒప్పందాలు సిఐటియు ఆధ్వర్యంలో సదరన్ డ్రగ్స్ లో జరిగాయని ఇవి కార్మికులకి ఎంతో మేలు చేశాయని సదరన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాసీం బీబీ, టి.రవీంద్రకుమార్ పేర్కొన్నారు. భవిష్యత్‌లో కూడా కార్మిక వర్గానికి మేలు చేసే మంచి వేతన ఒప్పందం చేస్తామని తెలిపారు. వీరికి సర్వారాయ కోకాకోలా బాట్లింగ్ యూనిట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.మాచారవు, కోస్టల్ పేపర్ మిల్లు సిఐటియు అనుబంధ సంఘం ప్రధాన కార్యదర్శి సాగర్, శివరామకృష్ణ వివిధ కార్మిక సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యకురాలు ఖాసీం బీబీ సిఐటియు పతాకాన్ని ఎగురవేశారు. ఈ గెలుపుకు కషిచేసిన నాయకులకు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోకాకోలా యూనియన్ నాయకులు పి.అచ్యుత రామయ్య, బి.రాజేశ్వరరావు, సదరన్ డ్రగ్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.రమేష్, జి.శివశంకర్, జి.సరోవరం, శోభారాణి, జె.సునీత, కుమారి, దేవి, లలిత, బి.ఆనంద్, సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో జింక మృత్యువాత

ప్రజాశక్తి- కడియం

మండలంలోని కడియపులంకలో కుక్కల దాడిలో జింక మృత్యువాత పడింది. గోదావరి లంకల్లో ఉండే వందలాది జింకల్లో కొన్ని గతంలో సంభవించిన వరదలకు గల్లంతయ్యాయి. శుక్రవారం గోదావరి లంక నుంచి చెదిరిపోయిన ఒక జింక కడియపులంకలో గోదావరి ఒడ్డుకు చేరింది. దీనిపై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో జింక తీవ్రంగా గాయపడింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ మార్గాని అమ్మాణి ఈ సమాచారాన్ని జిల్లా ఫారెస్ట్ అధికారులకు అందించారు. రాజమహేంద్రవరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శివప్రసాద్, బీట్ ఆఫీసర్ ఆనంద్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే అప్పటికే జింక మృతి చెందింది. జేగురుపాడు పశుసంవర్ధక శాఖ అధికారి కిరణ్, విఆర్ఒ జ్యోతి తదితరులు సమక్షంలో జింకకు శవ పంచనామా నిర్వహించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.



16న వాహనాలకు వేలం

ప్రజాశక్తి - ధవళేశ్వరం

తూర్పుగోదావరి జిల్లా సౌత్ జోన్ ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ నేరాల్లో సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 16 వేలం వేస్తామని ఎస్ఇబి అధికారులు తెలిపారు. ఎస్ఇబి ఎస్‌పి ఆదేశాల మేరకు ఆరోజు ఉదయం 10 గంటలకు ఎస్ఇబి జిల్లా కార్యాలయంలో వేలం జరుగుతుందన్నారు.

అకాశాన్నంటిని నిత్యావసరాల ధరలు

ప్రజాశక్తి - నిడదవోలు

నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయని టిడిపి పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు. నిడదవోలులోని రెండో వార్డులు శుక్రవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కారింకి నాగేశ్వరావు తెలుగు యువత అధ్యక్షులు కారింకి సాయిబాబా, కోరాడ రామదాసు, మధురబోయిన గణపతి, కేదారిశెట్టి రవి,పట్టణ తెలుగుదేశంపార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కోరుపల్లి గ్రామానికి చెందిన ఈరి వెంకటేశ్వర్లును ఆయన పరామర్శించారు. ఆయన వెంట కుందుల వీరవెంకటసత్యనారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

108 మంది లబ్ధిదారులకు కళ్యాణమస్తు

రూ.91లక్ష మేర ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకం కింద జిల్లాలో తొలి విడతగా 108 మంది లబ్ధిదారులకు రూ.91లక్షల మేర ఆర్థిక సాయం అందించామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. వైఎస్ఆర్ కళ్యాణ మస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకం ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. బటన్ నొక్కి 4,536 జంటల ఖాతాల్లో రూ.38.18 కోట్ల నగదు జమ చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కార్యక్రమంలో జెసి ఎన్.తేజ్‌భరత్, అధికారులు, లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకం కింద జిల్లాలో 108 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఈ పథకాన్ని అందిస్తున్నామన్నారు. జిల్లాలో63 మంది ఎస్‌సిలు, నలుగురు ఎస్‌సి కులాంతర వివాహం చేసుకున్నవారికి, 33 మంది బిసిలకు, ఐదుగురు బిసి కులాంతర వివాహాలు చేసుకున్నవారికి, ముగ్గురు మైనార్టీ వర్గాలకు చెందిన వారికి మొత్తంగా 108 మంది లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరిందన్నారు.



చెక్కును అందిస్తున్న కలెక్టర్ మాధవీలత

గతేడాది అక్టోబరు 1 నుంచి డిసెంబరు 31 మధ్య వివాహాలు చేసుకుని అర్హత ఉన్నవారికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. సంవత్సరంలో ప్రతి మూడు మాసాలకు ఒక సారి అర్హులైన వారు సంబంధిత సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు రూ.లక్ష, ఎస్‌సి, ఎస్‌టిలు కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20 లక్షలు, బిసిలకు రూ.50 వేలు, కులాంతర వివాహం చేసుకుంటే రూ.75 వేలు, వికలాంగులకు రూ.1.50 లక్షలు, బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సభ్యులకు రూ.50 వేలు చొప్పున అందిస్తున్నామన్నారు.

పెళ్లి అయిన 60 రోజుల్లోపు http://gsws-nbm.ap.gov.in ద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనంతరం అధికారులు దరఖాస్తులను పరిశీలించి, క్షేత్రస్థాయిలోనూ విచారించి అర్హుల జాబితాను ప్రకటిస్తారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివాహ సమయంలో వరుడుకి 21 ఏళ్లు, వధువుకు 18 ఏళ్లు వయస్సు నిండి, వధూవరులు కచ్చితంగా పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలనే నిబంధన ఉందన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు, చదువును ప్రోత్సహించడం కోసం పదో తరగతి నిబంధనను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ ఎస్.సుభాషిణి, డిఎల్‌డిఒలు పి.వీణాదేవి, వి.శాంతమణి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



వసతిగృహంలో విద్యార్థులతో మాట్లాడుతున్న జడ్జి ప్రత్యూషకుమారి

బిసి బాలుర వసతిగృహం పరిశీలన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూషకుమారి స్థానిక వై.జంక్షన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ బిసి సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. వసతిగృహ పరిసరాలు, వంటగదులు, టాయిలెట్లను పరిశీలించారు. వసతులు, పరిసరాల పరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మరింత సుచికరమైన, రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. తాగునీటి విషయంలో జాగ్రత్తలు పాటించాలని, టాయిలెట్లను ప్రతిరోజూ శుభ్రం చేయించాలని ఆదేశించారు.

గర్భిణుల వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి - గోపాలపురం

గర్భిణులు సక్రమంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే పురుడు పోసుకోవాలని సిడిపిఒ వైబిటి.సుందరి, డాక్టర్ శోభారాణి అన్నారు. శుక్రవారం స్థానిక సిహెచ్‌సిలో ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ సుందరి, డాక్టర్ శోభారాణి మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయరాదన్నారు. దీని వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయన్నారు. గర్భిణులు ప్రభుత్వం అందించే వైఎస్ఆర్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐరన్ మాత్రలు వాడాలన్నారు. క్రమం తప్పకుండా గుడ్లు, పాలు, ఆకుకూరలతో భోజనం తీసుకోవాలని సూచించారు. హుకుంపేట, అన్నదేవరపేట పిహెచ్‌సిలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు యువి.పద్మావతి, జెవి.రమణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

ఎలుకల నివారణ మందు పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సామూహిక ఎలుకల నివారణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఎలుకల నివారణ మందును ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి శుక్రవారం రైతులకు అందించారు. పాలంగి ఆర్‌బికెలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఎలుకల నివారణ మందును ఉచితంగా పంపిణీ చేస్తున్నారన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే పలుగ్రామాల్లో ఎలుకల మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, సర్పంచ్‌లు మెండే వెంకట్రావు, బొక్కా శ్రీనివాస్, జి.వీరవెంకటసత్యనారాయ; సొసైటీ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, కార్యదర్శి భార్గవిదేవి, కె.కృష్ణవేణి, మెండే లలిత కుమారి, ఎంపిడిఒ ఎ.శ్రీనివాస్, ఎఒ మీసాల విశ్వాసరావు, విస్తరణ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిపై దాడి ఘటనపై విచారణ

ప్రజాశక్తి - చాగల్లు

విద్యార్థిని చితక్కొటిన ఘటనపై డిప్యూటీ డిఇఒ ఎన్.రవీంద్రభారతి శుక్రవారం విచారణ నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుల నుంచి రాత పూర్వకంగా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాల పాత్రే కీలకమన్నారు. విద్యార్థులను కొట్టరాదన్నారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు. అనంతరం పలు పాఠశాలలను సందర్శించి మధ్యాహ్నా భోజనాన్ని పరిశీలించారు. ఆమె వెంట ఎంఇఒ వి.ఖాదర్‌బాబు, ఎంపిపి మట్టా వీరస్వామి, ఎంపిటిసి సభ్యులు సానబోయిన అర్జున్‌రావు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

ఉసులుమర్రులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - పెరవలి

మండలం ఉసులుమర్రులో శుక్రవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం టిడిపి నియోజవర్గం ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు, ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పడాల శ్రీనివాసు, డిసిఎంస్ మాజీ ఛైర్మన్ భూపతిరాజురవివర్మ, టిడిపి రాజమండ్రి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రామాంజనేయులు, మండల అధ్యక్షుడు అతికాల శ్రీను, నియోజకవర్గ ఐ టిడిపి అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు వాకలపూడి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యా పరిరక్షణ సమితి, ఆంధ్రప్రదేశ్ ఇచ్చిన పిలుపు మేరకు ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ వద్ద నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా ధర్నా జరిగింది. ఎపిటిఎఫ్(1938), పిడిఎస్‌యు, డిటిఎఫ్, ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది. ఎపిటిఎఫ్(1938) జిల్లా ప్రధాన కార్యదర్శి కెవివి.సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సంప్రదింపులు జరుపకుండా బలవంతంగా నూతన విద్యా విధానాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. దీని వల్ల రాబోయే కాలంలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్తుందన్నారు. వెంటనే దీనిని రద్దు చేయాలన్నారు. ఎపి ఎస్ఇసి జిల్లా కన్వీనర్ ఎస్.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం కారణంగా భవిష్యత్తులో రిజర్వేషన్లు రద్దయ్యే ప్రమాదం ఉందన్నారు. వేల ఉపాధ్యాయ పోస్టులు రద్దయ్యే అవకాశం ఉందన్నారు. ఎపిటిఎఫ్(1938) రాష్ట్ర కార్యదర్శి ఎ.ఉదయ బ్రహ్మం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానానికి ఆమోదం తెలిపిందన్నారు. 3,4,5 తరగతులను సమీప హైస్కూల్ లో కలపడం వల్ల ఉపాధ్యాయులపై ఒత్తిడి పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పింగళి శ్రీనివాస్, డేవిడ్ లివింగ్‌స్టన్, ఎస్.రామారావు, శాస్త్రి, బిఎస్‌పి నగర ఇన్‌ఛార్జి ఇసుకపట్ల రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హత్యా రాజకీయాలతో ప్రజల బెంబేలు

ప్రజాశక్తి - గోపాలపురం

రాష్ట్రంలో అధికార పార్టీ చేస్తున్న హత్యా రాజకీయాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారని, త్వరలోనే జగన్ హత్యా రాజకీయాలు బట్టబయలవుతాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. శుక్రవారం గోపాలపురం చెక్‌పోస్ట్ సెంటర్లో ప్రతి శుక్రవారం టిడిపి ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు, వద్ధులకు ఉచిత భోజనం దాతలు సహకారంతో అందిస్తున్నారు. ఇందులో భాగంగా మద్దిపాటి రాజేష్ ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన భోజనాన్ని ఆయన పేదలకు అందించారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం పేదల కడుపు నింపిందని, జగన్ ప్రభుత్వం పేదల కడుపు కొట్టిందని విమర్శించారు. జగన్ హత్యా రాజకీయాలకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. లోకేష్ చేస్తున్న పాదయాత్రకు విశేష స్పందన లభించడంతో వైసిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని విమర్శించారు. అభివృద్ధి మరిచి అప్పుల రాష్ట్రంగా పేరు తెచ్చిన ఘన చరిత్ర జగన్‌కే దకుకతుందన్నారు. ఈ అన్నా క్యాంటీన్ ద్వారా వద్ధులకు, నిరుపేదలకు భోజనం అందించేందుకు ముందుకొస్తున్న టిడిపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న వెంకట్రాజు

గండిపోశమ్మను దర్శించుకున్న ఎంఎల్ఎ శ్రీనివాస్‌నాయుడు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం


ఉండ్రాజవరంలో పునర్నిర్మాణం చేసి గండి పోశమ్మను ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అన్నసమారాధన ఎంఎల్ఎ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు టిడిపి గోపాలపురం మండల సమావేశం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని వేళచింతలగూడెంలో టిడిపి మండల సమావేశం శనివారం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి మద్దిపాటి వెంకటరాజు హాజరవుతారని టిడిపి మండల అధ్యక్షులు రొంగల సత్యనారాయణ తెలిపారు. మండల కమిటీ, గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలు పెద్దలు పాల్గొంటారన్నారు.

కార్టూ'నిజం'



పాప ప్రక్షాళన కోసమే అవకాశం ఇచ్చామయ్యా..!!!

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

మండలం లోని జి.మేడపాడు గ్రామంలో పేకాడుతున్న ముగ్గురు వ్యక్తులను శుక్రవారం సాయంత్రం సామర్లకోట సిఐ కె.దుర్గా ప్రసాద్ అరెస్ట్ చేశారు. వారికి వచ్చిన సమాచారం మేరకు సామర్లకోట సిఐ, సిబ్బంది దాడులు నిర్వహించారు. ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రరూ.7,300, పేక ముక్కలు సీజ్ చేశారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

రాయవరం మండలం వెదురుపాక గ్రామానికి చెందిన ఇంజమళ్ళ అనూష కపిలేశ్వరపురం మండలం పడమర ఖండ్రికలో అదశ్యమైందని ఆమె తండ్రి ఇంజమళ్ళ వీర్రాజు అంగర పోలీస్ స్టేషన్లో స్టేషన్ ఫిర్యాదు చేశారు . శుక్రవారం అంగర ఎస్ఐ చంటి తెలిపిన వివరాల ప్రకారం తన కుమార్తె హైదరాబాద్ నుంచి ఈనెల 7న పడమర కండ్రికలో అమ్మమ్మ ఇంటికి వచ్చినట్లు వీర్రాజు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అనూష కనిపించలేదంటూ 8న తన బంధువులు చెప్పారని, బంధువు ఇళ్లలోనూ, సమీప గ్రామాల్లోనూ, వెతికినా కనిపించకపోవడంతో కుమార్తె తండ్రి వీర్రాజు ఫిర్యాదు చేసినట్లు, దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

బంగారం గొలుసు అపహరణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

పింఛను పుస్తకం చూపించమంటూ వద్ధురాలు మెడలో రూ.లక్షా 20 వేలు విలువైన 60 గ్రాముల బంగారు గొలుసు ను అపహరించుకు పోయిన ఘటన కపిలేశ్వరపురం మండలం కాలేరు గ్రామ శివారు సుభద్రపురంలో గురువారం జరిగింది. అంగర ఎస్ఐ చంటి తెలిపిన వివరాల ప్రకారం సుభద్రాపురం లో ని తన ఇంటిలో ఉన్న పాలచర్ల లక్ష్మిని పింఛను పుస్తకం ఒకసారి ఇవ్వమంటూ గుర్తు తెలియని వ్యక్తి అడిగాడు. పుస్తకాన్ని ఇస్తుండగా తన మెడలో ఉన్న బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని మోటార్ బైకుపై పరారయ్యారంటూ అదే రోజు లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంటి తెలిపారు.

విధులకు ఆటకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి -కాట్రేనికోన

పోలీసులను దుర్భాషలాడి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ టి.శ్రీనివాస్ తెలిపారు.వివరాల ప్రకారము చెయ్యేరు సెంటర్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా అతివేగంగా ప్రయాణిస్తున్న వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని ఆపి, రికార్డ్ అడిగిన పోలీసులపై దుర్భషలాడి, విధులకు ఆటంకం కలిగించిన జల్లిగుంట గ్రామానికి చెందిన యాళ్ళ అనిల్ కుమార్‌పై కానిస్టేబుల్ సుధాకర్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అనిల్ కుమార్ పై కాట్రేనికోన ఎస్ఐ కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడిని ముమ్మిడివరం కోర్టు ముందు హాజరుపరచగా మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

పోక్సో కేసులో నిందితునికి జైలు, జరిమానా

ప్రజాశక్తి-మండపేట

పోక్సో కేసులో నిందితునికి 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా కాకినాడ జిల్లా పోక్సో కోర్టు విధించినట్లు రూరల్ ఎస్ఐ బి. శివకష్ణ శుక్రవారం తెలిపారు. 2016 సంవత్సరంలో మండలంలోని ద్వారపూడి గ్రామంలో శక్తి ట్రాన్స్ పోర్ట్ లాజిస్టిక్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న యువతిని అదే కార్యాలయంలో మేనేజర్ గా పని చేస్తున్న శివ కుమార్ ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. అతను పెళ్లికి నిరాకరించడంతో బాధితురాలు తల్లి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా అప్పటి ఎస్ఐ విద్యాసాగర్ కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు వాదోపవాదాలు అనంతరం నిందితునికి 10 సంవత్సరాలు జైలు, 2000 జరిమానా విధించింది. కేసు దర్యాప్తు సహకరించిన పోలీసులను ఎస్పి అభినందించారు.

అప్పల బాధతో యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి- రౌతులపూడి

మండల కేంద్రమైన రౌతులపూడికి చెందిన యాదగిరి శ్రీను (25) పురుగుల మందు సేవించి శుక్రవారం మతి చెందాడు పోలీసులు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి యాదగిరి శ్రీను తల్లిదండ్రులు స్థానికంగా ఉన్న వారి వద్ద అప్పు చేయగా మూడు సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి ఎక్కువ కావడంతో మనస్థాపానికి గురై బుధవారం పురుగుల మందుతాగాడు. శ్రీనును రౌతులపూడి ప్రభుత్వాసుపత్రికి వైద్యానికి తీసుకు వెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గురువారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ల గా శుక్రవారం మతి చెందాడని బంధువులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని అన్నవరం ఎస్ఐ శోభన్ కుమార్ తెలిపారు.

సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాల కన్వీనర్లు, గహ సారథులకు శుక్రవారం స్థానిక రామారావు పేటలోని క్యాంపు కార్యాలయం వద్ద శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు మాట్లాడుతూ పార్టీలకతీతంగా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అమలు జరుగుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ ఫలాలు అందించాలన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, అగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, పట్టణ కన్వీనర్ చింతా శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి అందరూ పాటు పడాలి

ప్రజాశక్తి-పిఠాపురం

మతసామరస్యానికి, సర్వమత సౌభ్రాతత్వానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం అధిపతి డాక్టర్ ఉమర్ అలీషా అన్నారు. పీఠం 95వ వార్షిక జ్ఞాన మహాసభల్లో రెండో రోజు శుక్రవారం ఆశ్రమ ప్రాంగణంలో జరిగిన సభలో ఆలీషా మాట్లాడారు. మానవునిలో మంచి చెడులను ప్రేరేపించేది మనసు అని అన్నారు. మనసులో భావాలను బట్టి మనిషి మనుగడ ఉంటుందన్నారు. మనసు ద్వారా మంచి, చెడు గుణ గణాల శక్తి మానవుడిపై ప్రభావం చూపిస్తుందని వెల్లడించారు. వివిధ మతాలకు చెందిన ప్రతినిధులతో చేతులు కలిపి మత సామరస్యానికి, సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. పీఠాన్ని దర్శించుకున్న వారిలో పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు, జెఎన్‌టియుకె వైస్‌ఛాన్సలర్ జివిఆర్.ప్రసాదరాజు, న్యాయమూర్తి చెరుకూరి రఘుపతి వసంత కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్, సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, రాజీవ్ గాంధీ లా కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, జ్యోతుల నాగేశ్వరరావు, తోట రామ్‌జీ ఉన్నారు. పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ పాల్గొన్నారు.



అలీషాను సత్కరిస్తున్న దృశ్యం



సభలో మాట్లాడుతున్న పైడికొండార్యులు

నేడు నిర్మలాశ్రమం వార్షికోత్సవం

ప్రజాశక్తి - తాళ్లరేవు

బొడ్డు చినవెంకటాయపాలెంలో ఉన్న శ్రీధర నిర్మలాశ్రమం 59వ వార్షికోత్సవం శనివారం నిర్వహించనున్నట్లు ఆశ్రమ ఉపాధ్యక్షులు కొపనాతి బాలకష్ణ తెలిపారు. విశాఖపట్నం జిల్లాకు చెందిన కాజులూరు పైడికొండాచార్యులు సభాధ్యక్షతన శుక్రవారం సాయంత్రం విషయ నిర్ణయ సభ నిర్వహించారు. గురువును మించిన దైవం లేదని, మనది కాని దాని కోసం ఆశ పడవద్దని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నగర సంకీర్తన, పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం ఆశ్రమ వ్యవస్థాపకులు సమరస నిర్మలానంద కొపనాతి గంగరాజాచార్యులు 22వ వార్షికా రాధన, అనంతరం జరుగనున్న వేదాంత వైజ్ఞానిక సభకు అనంతపురం గోగిచర్ల బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన వేదాంత వైజ్ఞానిక సభ, అన్నదానము, భజన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న ఎంపిపి సత్తిబాబు

కూలీలను వెనక్కి పంపడం దారుణం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

కాస్త ఆలస్యంగా పనికి వెళ్లిన 150 మంది ఉపాధి హామీ కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్ వెనక్కి వెళ్ళిపోమని చెప్పడం ఏమిటని ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు ప్రశ్నించారు. ఉపాధి కూలీలతో ఎంపిపి మాట్లాడుతూ వేట్లపాలెంలో గ్రామానికి పొలాలకు ఎక్కువ దూరం ఉందన్నారు. దానికి తోడు ఉదయం 6:30 దాటితే తప్ప మంచు విపరీతంగా పడుతున్నందున కార్మికులు కాస్త ఆలస్యంగా పని ప్రదేశానికి చేరుకున్నట్టు చెప్పారు. కార్మికులకు పని టార్గెట్ నిర్ణయించి దానిని పూర్తిచేసేలా చూడాలి తప్ప ఇబ్బందులకు గురి చేయకూడదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు.

23వ డివిజన్‌లో గడపగడపకూ..

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ 23వ డివిజన్‌లో సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. జగన్నాథపురం, మేకావారి వీధి, నలమాటి వారి వీధి, గోపి వారి సందు ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళదీప్తి కుమార్, వైసిపి నగర అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, మాజీ కార్పొరేటర్లు మీసాల దుర్గాప్రసాద్, మీసాల శ్రీదేవి వీరి వెంట ఉన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ మూడున్నరేళ్ల పాలనలో ప్రభుత్వం అమలు చేసిన పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎంఎల్ఎ ద్వారంపూడి చెప్పారు. ముఖ్యంగా సచివాలయ, వాలంటరీ వ్యవస్థలను తమ రాష్ట్రాల్లో కూడా అమలు చేసేందుకు దేశంలోని పలు రాష్ట్రాలు ఆలోచన చేస్తున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు చూరగున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని ఎంఎల్ఎ ద్వారంపూడి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్ నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిఇ మాధవి, టిపి ఆర్ఒ మానే కష్ణమోహన్, మాజీ డిప్యూటీ మేయర్, మీసాల ఉదయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు నల్లబిల్లి సుజాత, కర్రి శైలజ, పేర్ల జోగారావు, జగన్నాథన్ విజయ్ కుమార్, సంగాని నందం కామాడి సీత, నగర బిసి సెల్ అధ్యక్షుడు పేర్ల రజిని కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతున్న ఎంఎల్ఎ

కొత్త పన్నుల్లో మినహాయింపులు ఇవ్వాలి

ప్రజాశక్తి-కాకినాడ

కొత్త పన్ను విధానంలో సెక్షన్ 80సి, 80డి, 24సి క్రింద మినహాయింపులు లేకపోవడం తీవ్ర నిరాశ కల్పించిందని ఎంపీ వంగా గీత పార్లమెంటులో ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె ఢిల్లీలోని పార్లమెంట్లో మాట్లాడుతూ గహ నిర్మాణం కోసం తీసుకున్న అసలు, ఎల్ఐసి ప్రీమియం, ప్రావిడెంట్ ఫండ్, గహ నిర్మాణ వడ్డీ, మెడికల్ ఇన్సూరెన్స్ వంటి మినహాయింపులు సగటు భారతీయునికి ఆర్థిక క్రమశిక్షణ కోసం ఎంతో ఉపయోగమన్నారు. కొత్త పన్ను విధానంలో గృహ నిర్మాణ వడ్డీ మినహాయింపు లేకపోవటం సగటు జీవి సొంతిల్లు కట్టుకోవాలనే ఆలోచన విరమించుకునే అవకాశం ఉందన్నారు. దీనివల్ల గృహ నిర్మాణం కుంటుపడి ప్రత్యక్షంగా లేక పరోక్షంగా వివిధ వృత్తులపై ఆధారపడిన సాధారణ కార్మికులు, రోజువారి కూలీలు, సామాన్య భారతీయుని ఉపాధి దెబ్బతిని ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపవచ్చన్నారు. ప్రావిడెంట్ ఫండ్, ఎల్ఐసి ప్రీమియం, గృహ నిర్మాణ వడ్డీ, మెడికల్ ఇన్సూరెన్స్‌పై మినహాయింపులు లేకపోతే సగటు జీవి వీటిని కట్టడానికి వెనకడుగు వేస్తే, సగటు జీవి ఆర్థిక క్రమశిక్షణపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. కొత్త పన్ను విధానంపై పునరాలోచించి మినహాయింపులు జోడించి సగటు భారతీయుని ఆశలు బతికించాలని పార్లమెంట్లో ఎంపీ వంగా గీత కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నాయీ బ్రాహ్మణులకు అరుదైన అవకాశం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో, ఎన్నికల ముందు నిర్వహించిన బిసి గర్జనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారనీ తాళ్లరేవు నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మహేష్ అన్నారు. దేవదాయ శాఖ పరిధిలోని ఆలయాల ట్రస్టు బోర్డు సభ్యుల నియామకాల్లో నాయీ బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి ఒకరికి స్థానం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో సంఘం ఆధ్వర్యంలో సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆలయాల్లో పలు కార్యక్రమాల్లో సేవలందించే నాయీ బ్రాహ్మణుల స్వప్నాన్ని నిజం చేస్తూ గవర్నర్ ద్వారా ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేయడం, దేశ చరిత్రలోనే నాయీ బ్రాహ్మణులకు అరుదైన గౌరవం ఇవ్వడం పట్ల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



మ్యాగజైన్స్ పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

వినియోగదారుల చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టం-2019పై అవగాహన పెంచుకోవాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణమూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక వరహాలయ్య పేటలోని 16,17 వార్డుల సచివాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ వినియోగదారులు తాము కొనుగోలు చేసిన వస్తువుల కొలతలు తేడాలున్నా, మోసం జరిగినట్టు గుర్తించినా, నాణ్యత ప్రమాణాలు లోపించినా జిల్లా వినియోగదారుల సంఘానికి ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకీ బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనంతరం వినియోగదారులకు అవగాహన పెంచే ప్రభుత్వం సరఫరా చేసిన మ్యాగజైన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎం.భాస్కరరావు, సభ్యులు కెవివి.లక్ష్మి, వేదుల శ్యామల, సచివాలయ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వైద్యులు

రాజు న్యూరో హాస్పిటల్‌లో గ్యాస్ట్రో ఎంట్రాలజీ సేవలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజు న్యూరో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ బలభద్ర రఘువీర్ ఆధ్వర్యంలో గ్యాస్ట్రోఎంటరాలజీ సూపర్ స్పెషాలిటీ సేవలు ఈనెల 12వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని ఆ సంస్థ ఎండి డాక్టర్ బలబద్ర వెంకటరాజు తెలిపారు. హాస్పిటల్ ప్రాంగణంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బలబద్ర వెంకటరాజు మాట్లాడుతూ 12వ తేదీన గ్యాస్ట్రోఎంటరాలజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపీ మార్గాని భరత్ రామ్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి భవాని, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జక్కంపూడి రాజా, చిర్ల జగ్గిరెడ్డి లతోపాటు పలువురు నగర, జిల్లా ప్రముఖులు అధికారులు హాజరు కాలు ఉన్నారని తెలిపారు. గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ బలభద్ర రఘువీర్ మాట్లాడుతూ జీర్ణకోశ సంబంధిత వ్యాధుల నిర్ధారణ చికిత్సకు ఎండోస్కోపీ కోలనోస్కోపీలతో పాటుగా రాజమహేంద్రవరం లోనే మొట్టమొదటిసారిగా మానోమెట్రీ బయో ఫీడ్బ్యాక్ రిఫ్లెక్స్ మానిటరింగ్ సిస్టం హెచ్ పై లో రి బ్రేత్ టెస్ట్ వంటి అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా తమ సంస్థ జిల్లాలో ప్రజలకు సేవలు అందిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ వినోద్ కుమార్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ మౌనిక, గైనకాలజిస్ట్ డాక్టర్ భానుమతి, ఆర్థోపెడిషియన్ డాక్టర్ ప్రదీప్ గంధర్వ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రవి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్లో ఎపికి తీవ్ర అన్యాయం

ప్రజాశక్తి - ఆలమూరు

2023-24 కేంద్ర బడ్జెట్ లో ఏపీకి బీజేపీ ప్రభుత్వం చేసిన తీవ్ర అన్యాయానికి సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కె.రామకష్ణ మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో కోత విధించి విద్యా, వైద్య అభివద్ధిని పూర్తిగా పక్కన పెట్టిందన్నారు. ఉపాధిహామీ నిధులు తగ్గించి, నిరుద్యోగాన్ని మరింతగా పెంచుతుందన్నారు. అసమానతలు, ద్రవ్యోల్బణం, గ్రామీణ సంక్షోభాన్ని పరిగణంలోకి తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైయిందన్నారు కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు జి.రవికుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు వి.శామ్యూల్, మండల పార్టీ సభ్యులు జె.ఏసురాజు, యాకోబు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

ప్రజాశక్తి -ఆత్రేయపురం

స్థానిక సంస్థల ఎమ్ఎల్‌సి ఎన్నికల సందర్భంగా అన్ని గ్రామాలలో ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిందనీ, పంచాయతీ కార్యదర్శులు అందరూ ఈ నియమావళిని పాటించాలని ఎంపిడిఒ నాతి బుజ్జి పేర్కొన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు .ఆయుష్మాన్ భారత్ ఇకెవైసి, మిషన్ అంత్యోదయ సర్వే, సమగ్ర అభివద్ధి సూచికల సర్వే, గ్రామ సచివాలయ సర్వీసులు తదితర అంశాలపై సమర్పించారు. సమావేశంలో ఎఒ సురేంద్ర రెడ్డి, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు



హమారా ప్రసాద్‌పై ఫిర్యాదుచేస్తున్న దళిత నాయకులు

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-రాజోలు

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎన్ హమారా ప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజోలు నియోజకవర్గ దళిత సంఘ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశారు. హమారా ప్రసాద్ పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, హమారా ప్రసాద్ కు మద్దతు ఇస్తున్న అతని అనుచరులపై కేసులు నమోదు చేయాలని పోలీసులను కోరారు. అంతకుముందు రాజోలు అంబేద్కర్ సామాజిక భవనంలో దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దళిత నాయకులు మాట్లాడుతూ ఎపి రాష్ట్రం నుంచి సరిపెళ్ల రాజేష్, తెలంగాణ రాష్ట్రం నుంచి హమారా ప్రసాద్ లు అంబేద్కర్ రచనలపై, అంబేద్కర్ పై విమర్శలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగుడుతున్న హమారా ప్రసాద్ ను వెంటనే దేశ బహిష్కరణ చేయాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడియం నాయకుడు దీపాటి శివప్రసాద్, దళిత చైతన్య వేదిక సమన్వయ కర్త బత్తుల జనార్ధనరావు, ఎస్‌సి వెల్ఫేర్ కార్యదర్శి కొల్లబత్తుల సతీష్, మట్టా సురేష్, అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణ సమితి అధ్యక్షులు బొంతు మణిరాజు, దళిత నాయకులు సరేళ్ల సురేష్, డాక్టర్ జాన్, కోరుకొండ రాజా, బొడ్డపల్లి పుల్లయ్య, బత్తుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

మోరంపూడి వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

త్వరలో పూర్తి స్థాయిలో మోరంపూడి జంక్షన్ వద్ద పై వంతెన పనులు నిర్మాణం చేపట్టనున్న దృష్ట్యా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పనులు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులు కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్ఠత్మకంగా చేపట్టిన పై వంతెన నిర్మాణానికి చెందిన పనులు ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. మోరంపూడి జంక్షన్ వద్ద మోరంపూడి ఎన్ హెచ్ - 216 ఎ వద్ద నాలుగు లైన్ల ఫ్లైఓవర్‌కి చెందిన ప్రాజెక్ట్ పొడవు: 1.42 కి.మీ పనుల నేపథ్యంలో ఎన్ హెచ్ అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ట్రాఫిక్ పోలీసులు క్షేత్ర స్థాయి పర్యటన చేసి సూచనలు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో కాంట్రాక్ట్ ఏజెన్సీకి చెందిన మేనేజర్ సురేష్ కుమార్ తదితరులు కలిశారు.

In the Court of the II Addl. Judiacial First Class Magistrate, Rajahmundry
Crl.M.P. No. 2506 of 2015
in
CCSR No. 2334 of 2014

Between:
Dora Satya Malli Viswanadha Anji Prakash ***...Petitioner/ Complainant***
AND
Kanumuri Venkata Subba Raju ***...Respondent/ Accused***

Respondent:
Kanumuri Venkata Subbaraju, S/o. Satyanarayana Raju, Hindu, aged 46 years, D.No. 2-50, Pulidindi (V), Atreyapuram Mandal, E.G.Dt.,

Whereas the above named petitioner/ compalinant filed the above petition to condone the delay in NI act complaint against the respondent/ accused. The case stands posted to **23-02-2023** for appearance of the respondent/ accused **at 10.30 A.M.** before the said court. Take notice that you/respondent/ accused if fail to appear before the said court on that day, the matter will be proceeded ex-parte in your absence.

S.KUMAR, Advocate
H.No.78-10-10, Syamala Nagar
Rajahmundry

In the Court of the IIIrd Additional District and Sessions Judge, Kakinada (MACT)
I.A. No. 54/2023
M.V.O.P. No. 59/2022

Between:
Padala Veera Kumar ***...Petitioner***
AND
1. Gouthu Suresh
2. The I.C.I.C.I. Lombard General Insurance Company Limited. ***...Respondents***

To:
R-1: Gouthu Suresh, S/o. Gouthu Buchimanikya Gangadhara Rao, Hindu, age 20 years, Occ: Driver cum Owner of (Crime Vehicle) Bike bearing Regd. No. AP-39-LU-2829, R/o. Door No. 1-3, Satish Chandra Bhavan, Vakatippa (Village), U.Kottapalli (Mandalam), East Godavari District.

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 14-2-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
KALUTURI BALA VENKATA SUBBA RAO
KALUTURI PADMANI
DUDALA RAMAKRISHNA
MANCHELA V.V.S.S.PRASAD
Advocates, Kakinada

పాస్‌పోర్టు పోయినది

కొవ్వూరు మండలం, తోగుమ్మి గ్రామానికి చెందిన మాగాపు నరసింహారావు కుమారుడు సత్యనారాయణ అను నాకు ప్రభుత్వ పాస్ పోర్టు కార్యాలయం నుండి నం. **E4435852** తో పాస్‌పోర్టు పొందియున్నాను. ది. 02-01-2023వ తేదీన సదరు ఒరిజినల్ పాస్‌పోర్టు కొవ్వూరు బస్ స్టాండు సమీపంలో గల జిరాక్స్ సెంటర్ వద్ద పడిపోయినది. దొరికినవారు క్రింద అడ్రస్‌కు సమాచారం తెలుపగలరు.

మాగాపు సత్యనారాయణ
S/o. నరసింహారావు, డో.నెం. 3/26, గొల్లల వీధి, తోగుమ్మి, కొవ్వూరు మండలం
సెల్: 98480 22143

దావా సమను ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు
O.S.No. 12/2022

వాది: పెద్దాపురం మునిసిపాలిటీ, పెద్దాపురం, రిప్రజెంటెడ్ బై కమీషనరు, పెద్దాపురం
ప్రతివాది: కర్రి సత్య గంగా లక్ష్మి @ రజని
ప్రతివాది: కర్రి సత్య గంగా లక్ష్మి @ రజని, తండ్రి: అప్పన్న దొర, డో.నెం. 2-33, గోరింట గ్రామం, పెద్దాపురం మండలం.

పై నెంబరు దావా పరిహారం నిమిత్తం మీపైన వాది అను వారు పై కోర్టులో దావా దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియచేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట **ది.23-02-2023 తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు కావలెను.** లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

చావలి కృష్ణారావు,
వాది తరుపు అడ్వకేట్,
డో.నెం. 9-1-32, ప్లీడర్ల వీధి, పెద్దాపురం

కోర్టు ప్రకటన
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, భీమడోలు, ఏలూరు జిల్లా
E.P. No. 10/2020 in F.D.I.A. No. 1/2017 in O.S. No. 63/2016

Between:
Sri Godasi Pallamraju ***...D.Hr/Plaintiff***
AND
Sri Kella Nageswara Rao ***...J.Dr/Defendant***

Respondent/ Defendant:
Sri Kella Nageswara Rao, S/o. Appa Rao, Hindu, Male, aged 43 yrs, Cultivation, R/o. D.No. 34-2-21/2, Mangalavarapu peta, Rajahmundry Town, E.G.Dist.,

పై నెంబరు దావా E.P. No. 10/2020 in F.D.I.A. No. 1/2017 in O.S. 63/2016 గ్రంథములో J.Dr కు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు (సబ్‌స్టిట్యూట్ సర్వీస్) పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు అమలుకు ది. 27-01-2023న ఆర్డరు వేసినారు. **ది. 27-02-2023వ తేదీన వాయిదా.** మీరు పై వాయిదా తేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడును.

G.KRISHNAPRASAD RAO
Advocate, Bhimadole, Cell: 9948266899